# బాలల శ్రీ వెంకయ్యస్వామి

## Balala Sri Venkaiah Swami



శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్



అంకితము

## శ్రీ భరద్వాజ మాస్టర్ గారి పాదపద్మములకు

# ముందుమాట

గొలగమూడి శ్రీ వెంకయ్యస్వామివారి జీవితము, లీలలు, బోధలను శ్రీ పెసల సుబ్బరామయ్యగారు (సార్) ఎన్నో సంవత్సరాలపాటు శ్రమించి, మనకు అవధూత లీల వంటి పుస్తకములు ఎన్నింటినో అందజేసారు. అయితే, స్వామివారి గురించి పిల్లలకు, వారి హృదయాలకు హత్తుకునేలా, వారి మనసుకు నచ్చే విధంగా అందచేయాలనే ఉద్దేశ్యంతో, సార్ వ్రాసిన గ్రంధములనుండి కొన్ని లీలలను తీసుకుని రూపొందించిన (లీలా) పుష్పమాలయే ఈ పుస్తకము.

సార్‌యొక్క గురువుగారైన పూజ్యశ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారుగారు సార్‌కి మొట్టమొదటిసారిగా శ్రీ స్వామివారినిగూర్చి తెలియజేసి, “స్వామివారు భూమిపై నడిచే దైవము” అని చెప్పారు. స్వామివారిని దర్శించి, సేవించుకుని, ఆయన వద్దకు వచ్చే భక్తుల అనుభవాలను సేకరించి, గ్రంధరూపములో అందరితో పంచుకొనమని ప్రోత్సహించారు. అప్పటికే శ్రీ షిరిడి సాయిబాబా భక్తులైన సార్‌తో, “బాబాకు – స్వామివారికి భేదం లేదు” అని అనుభవపూర్వకముగా తెలియచేసారు. కావున, ఈ “బాలల శ్రీ వెంకయ్యస్వామి” పుస్తకము, శ్రీ వెంకయ్యస్వామి, శ్రీ భరద్వాజ మాస్టారు, శ్రీ సాయిబాబా మరియు శ్రీ సుబ్బరామయ్య సార్ అనే మహనీయుల అనుగ్రహ ప్రసాదము అని గుర్తుంచుకుని శ్రద్ధతో చదువుకోవాలి.

పిల్లలకు ఆసక్తిగా ఉండటంకోసం, ఇందులోని ప్రతిలీలను అందమైన చిత్రలేఖనముల రూపములో అందచేశాము. ప్రతి లీలకు సంబందించిన ఒక ముఖ్యమైన నామమును ఆ లీలకు శీర్షికగా ఇవ్వబడినది. కాబట్టి ఈ పుస్తకాన్ని, శ్రీ స్వామివారి దివ్యనామములకు సంబంధించిన లీలలు ఆంగ్లభాషలో కూడా ఈ పుస్తకములో ఆందజేసాము. ఈ పుస్తకము ముఖ్యముగా పిల్లలను దృష్టిలోపెట్టుకుని వ్రాయబడినప్పటికీ, ఆ దివ్యలీలలను చెప్పే మిషతో పెద్దలుకూడా వాటిని చదివి, మననంచేసుకుని హృదయ పూర్వకంగా నామస్మరణ చేసి అందరమూ తరిద్దాం!

# 1 ఓం శ్రీ గురుదేవ దత్తాత్రేయాయ నమః

## Om Sri Gurudeva Dattatreyaya Namaha





శ్రీ వెంకయ్యస్వామి నెల్లూరు జిల్లాలో నాగులవెల్లుటూరు అనే గ్రామంలో - సోంపల్లి పిచ్చమ్మ, పెంచలయ్య అనే పుణ్య దంపతులకు జ్యేష్ఠ పుత్రునిగా జన్మించారు. పువ్వు పుట్ట గానే పరిమళించినట్లు స్వామివారు చిన్న నాటి నుండే ఎన్నో మంచి గుణాలను కలిగి ఉండేవారు.

Sri Venkaiah Swami is the first child of the meritorious parents Sri Sompally Pichamma and Sri Penchalaiah. Swami is born in Nagulavelluturu village in Nellore district. Just like the fragrance of a flower naturally spreads from the very moment of its blossoming, Swami has been an embodiment of noble qualities from His childhood itself.

"సంపూర్ణ విశ్వాసంతో ఇక్కడకొచ్చి ఏదనుకుంటే అది అయ్యేదే గదయ్యా"

# 2 ఓం ఏకాంత ప్రియాయ నమః

## Om Ekanta Priyaya Namaha





5 సం॥ వయస్సు నుండే శ్రీ స్వామివారు ఏకాంత ప్రియులు. ఆడుకొనుటకు పిల్లలు రమ్మని పిలువగా, "ఒరేయ్ నేను దొంగతనం చేసి వచ్చాను. పోలీసులు వచ్చి నన్ను పట్టు కుంటారు పోండి". అని అందరినీ తరిమేసి, తాను తలుపు చాటున ధ్యానస్థులయ్యేవారు."

Swami likes to be in solitude from a tender age of five years itself. When the fellow children invite Him to come and play with them, He used to escape from them by saying, "I have committed a theft. Police will come anytime and catch me. Go away from here. Otherwise you will also be in trouble!" After they flee away, Swami used to quietly immerse in deep meditation in one corner of the room.

మైసూరు మహారాజు కనిపిస్తే మనకేమొస్తుంది? మనం చేసుకున్నదే గదా మనకు"

# 3 ఓం ధర్మ విగ్రహాయ నమః

## Om Dharma Vigrahaya Namaha





స్వామివారు చిన్నప్పటి నుండి దర్మాత్ముడని ప్రతీతి. తన వయసు పిల్లలకు తగాదాలు వచ్చినప్పుడు వారందరూ స్వామి వద్దకు వచ్చి వారినే తీర్పు చెప్పమని చుట్టూ చేరి అడిగేవారు

Swami has been an embodiment of virtuousness from childhood itself. When His fellow children had a quarrel within themselves, they used to come to Swami to seek His help to resolve it through His Judgement.

"పావలా దొంగిలిస్తే పది రూపాయలు నష్టపోతుండ్లాయ్యా!"

# 4 ఓం సత్య స్వరూపాయన నమః

## Om Satya Svaroopaaya Namaha





స్వామి వారికి అబద్ధంచెప్పడం గిట్టేది కాదు. సుమారు 10 సం వయస్సులో ఒక రోజు వారి ఇంటికి ఒక బిచ్చగాడు వచ్చాడు. వారి తల్లిగారు ఇంటిలో గింజలు లేవు పొమ్మన్నారు. అప్పుడు స్వామివారు అతనితో "అరగంట ఆగి వచ్చావంటే పాతర తీసి జొన్న గింజలు తీస్తారు. అప్పుడు వచ్చి పెట్టించుకు పో! " అన్నారు.

Swami does not like telling lies. When He was around ten years old, a beggar came to their house. Swami's mother asked the beggar to go away saying that there were no grains to give Him. Swami immediately told the beggar, "The grains will be taken from the granary soon, and so, you come back after half an hour to collect the grains!".

"సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ సాధించండి"

## 5 ఓం కరుణా మూర్తయే నమః

## Om Karunaa Moortaye Namaha





స్వామివారు పొలం నుండి పచ్చ గడ్డి కోసి తెచ్చేటప్పుడు, దారిలో బక్క చిక్కిన పశువులు ఎండుటాకులు తింటూ కనిపించా యంటే, తన తలపై నున్న గడ్డిమోపును వాటి ముందు వేసి, వట్టి చేతులతో ఇంటికి వచ్చేవారు.

If Swami happens to see, on His way to home, any cattle wandering for food, He used to feed them with the green grass that He has originally collected for their own cattle. He used to then return home quietly with empty hands.

అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా

# 6 ఓం కర్మ యోగినే నమః

## Om Karma Yogine Namaha





స్వామివారు చేను దున్నితే - రూళ్ళకర్ర, పెన్సిలుతో గీత గీసినంత చక్కగా ఉండి, ఆ నాగటి చాలులో ఒకవైపు కోడి గ్రుడ్డు పెట్టి, రెండవ వైపు నుండి చూస్తే కనిపించేటంత చక్కగా ఉండేది. ఇద్దరు మనుష్యులు చేసే పని తామొక్కరే చేసే వారు.

When Swami ploughs a land, He does it so meticulously and perfectly that if an egg is kept on one side of that ploughed mark, one can see it by looking from the other end of that ploughed mark. Swami used to do the work that is equivalent to the work usually done by two people put together.

**అందరికీ పంట పండించాను, దాన్ని దొంగలు పడి దోచుకోకుండా చూచుకోండి**

# 7 ఓం ఉన్మత్త వేషాయ నమః

## Om Unmatta Veshaaya Namaha





స్వామివారికి 20 సంల వయస్సులో తీవ్రంగా జ్వరం వచ్చి, సుమారు నెల రోజుల పాటు మంచం మీదనే ఉండి పోయారు. ఆ తరువాత నుండి, "చాకలి యోగం - మంగలి యోగం డుబ్ డుక్ డుబ్ డుక్" అని అరుస్తూ నిర్జన ప్రదేశాలలో తిరుగుతూ ఉండేవారు. అడవులలో తిరుగుతున్నందువల్ల గుడ్డలు చీలికలుగా చిరిగి పోయేవి. స్వామివారి తల్లి కొత్త బట్టలు ఇంటిలో ఉంచితే ఎప్పుడో ఒకసారి వచ్చి ధరించి వెళ్ళి పోయేవారు.

At the age of 20 years, Swami was struck down by a severe fever, and was bedridden for almost a month. After recovering from the fever, Swami used to wander in desolate places shouting "Chakali (washerman) yogam, Mangali (barbar) yogam, dubduk dubduk". Due to His endless wandering, His clothes were torn to pieces over time. Occasionally, Swami used to come home and wear the new clothes kept ready by His mother, and run away from home again.

"ఆశబోతే అంతా పోతుండ్లాయ్యా"

# 8 ఓం భగవాన్ శ్రీ వెంకయ్యస్వామినే నమః

## Om Bhagavan Sri Venkaiah Swamine Namaha





అలా అడవులలో తిరిగే పిచ్చి వెంకయ్య కనబడకుండా ఎక్కడికో వెళ్ళిపోయారు. ఆ సమయంలోనే వారిని ఒక మహనీయుడు కలిసి కళ్ళుమూసుకోమన్నారట. అంతే! కళ్ళు తెరిచే సరికి పెంచలకోనలోని ఒక గుహలో ఋషీశ్వరుల మధ్యలో ఉన్నారు. అప్పటి నుండి 10 -15 సం ల తర్వాత, "భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి" గా పూర్ణత్వమును పొంది, ఆ పరిసర గ్రామాలలోనే తిరిగి దర్శనమిచ్చారు.

Such wandering "insane" Venkaiah suddenly disappeared from the public view. It was later told that a great Mahatma appeared before Him, and asked to close His eyes. By the time He opened His eyes, He found Himself inside a cave in Penchalkona, in the midst of many Rishis. In the next 10-15 years, He attained perfection (God realization) and only then, He reappeared in the nearby villages as "Bhagavan Sri Venkaiah Swami".

"మంత్రం మెక్కడుంది తంత్రమెక్కడుంది? చూచుకుంటూ పొయ్యేదే గదయ్యా"

# 9.1 ఓం సర్వజ్ఞాయ నమః

## Om Sarvajnaaya Namaha





ఒకరోజు సాయంత్రం స్వామివారి సేవకుడు జయరామ రాజు 3 మైళ్ళ దూరంలో ఉన్న గ్రామం నుండి తెచ్చుకున్న వంట పాత్రను తిరిగి ఇచ్చి వచ్చుటకు స్వామివారి అనుమతిని అడిగాడు. శ్రీస్వామివారు అతనితో "ఇప్పుడు వద్దు, రేపు పొద్దున్న వెళ్ళు" అన్నారు. కానీ అతను స్వామివారి మాట లక్ష్యపెట్టకుండా బయలుదేరాడు.

On one evening, Jayaramaraju, a servant of Swami, sought Swami's permission to go to a nearby village (at 3 miles distance) for returning the cooking utensils that they had borrowed earlier from there. Swami told him not to go now, and asked him to go there tomorrow. But Jayaramaraju ignored Swami's orders and started his travel right away.

"మీరు నన్ను వదలినా నేను మిమ్మల్ని వదలను"

# 9.2 ఓం సర్వజ్ఞాయ నమః

## Om Sarvajnaaya Namaha





జయరామరాజు వెళ్ళేదారిలో ఒక కోడెత్రాచు తోకపై నిలబడి బుసలు కొట్టుచూ అతనిని అడ్డగించింది. ఒకటిన్నర గంటల సేపు ఎటుపోతే అటువైపు వచ్చేది, తాను నిలబడితే అది నిలబడేది.

On his way to the village, a cobra attacked him and did not give him way" He tried to escape from it by running away from there, but the snake followed him wherever he went. This situation continued for one and half hours, and he could not escape from the snake.

"దారం తెగిపోకుండా చూచుకుంటే నేనెప్పుడూ మీతోటే ఉండ్లాయ్యా."

# 9.3 ఓం సర్వజ్ఞాయ నమః

## Om Sarvajnaaya Namaha





చివరికి పశ్చాత్తాపము చెంది, "స్వామి! సర్వజ్ఞులైన మీరు చెప్పిన మాట విననందున నాకు ప్రాణహాని కలిగింది" అని చెంపలేసుకుని స్వామిని ప్రార్థించాడు. వెంటనే ఆ పాము పడగ దించి చెట్లలోనికి వెళ్ళిపోయింది..

At last, he realised his mistake and repented for not listening to Swami's word. He then whole heartedly prayed saying, "Oh omniscient Swami! I turned a deaf ear to your orders, and as a result of it, my life is in grave danger now. Please pardon me." Immediately the snake turned its head down and swiftly moved into the nearby woods.

"అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా"

# 10.1 ఓం సర్వసమర్ధాయ నమః

## Om Sarva Samardhaya Namaha





ఒకప్పుడు శ్రీ స్వామివారు పెన్నా నదికి అవతల గట్టున విడిది చేసి ఉన్నారని భక్తురాలు వక్కెమ్మకు తెలిసి, ఆతృతగా స్వామి దర్శనార్థం బయలుదేరింది. ఏటిలో నీళ్ళలోతుగా పారు తున్నాయని, నదిని దాట వద్దని చెప్పిన మిత్రుల మాటలు విని, "స్వామి వద్దకు పోలేకున్నాను" అని బాధపడింది.

Once, Swami was staying on the banks of Penna river, and His ardent devotee Vakkemma was on the other side of the river. At that time, the levels of water in the river were very high and deep and it was flowing at its full speed. Her friends cautioned her not to cross the river under such dangerous conditions. Vakkemma became restless as she was unable to have the darshan of Swami.

"ఒకరిని పొమ్మనే దాని కంటే మనమే పోవడం మంచిదయ్యా"

# 10.2 ఓం సర్వసమర్థాయ నమః
## Om Sarva Samardhaya Namaha





కొంతసేపటికి స్వామివారిని ఎలాగైనా దర్శించాలని వక్కెమ్మకు తీవ్రంగా అనిపించి ఉదృతముగా ప్రవహిస్తున్న ఏటిలోంచి నడిచిపోతుంటే, నీరు చీలమండలు వరకే వచ్చింది. ఏరు పొంగి పొరలుతుందని తన మిత్రులు ఎందుకు అబద్ధం చెప్పారో అని అనుకున్నది.

After some time, the desire of Vakkemma to have the darshan of Sri Swami became so intense that she decided to cross the river by foot by not caring about the consequences. As she started walking in the river, she was surprised to note that water level was coming only up to her ankles! She was puzzled about why her friends falsely alarmed her to not to cross the river.

"ఆశబోతే అంతా పోతుండ్లాయ్యా"

# 10.3 ఓం సర్వసమర్ధాయ నమః

## Om Sarva Samardhaya Namaha





ఆమె స్వామి వారి దగ్గరకు వెళ్ళగా, అక్కడున్న సేవకులు, "నీవు నిండుగా పొంగుతున్న నదిని దాటి ఎలా వచ్చావు?" అని ఆశ్చర్యంతో ఆమెను అడిగారు. సర్వసమర్ధుడైన స్వామి అనుగ్రహం వలననే, ఆ నది నిండుగా పారుతు న్నప్పటికి తనకు నీరు చీలమండల వరకే వచ్చిందన్న అద్భుతం ఆమెకు అప్పుడు అర్థమైంది.

As Vakkemma went near Swami, the servants present there enquired her with astonishment on how she was able to cross such a flooding river and came there. Only then, Vakkemma realised the miracle that happened due to the boundless grace of the omnipotent Swami: although the river was at its fullest, the waters came only till her ankles!

"వాళ్ళుండేదాన్ని బట్టి గదయ్యా మనముండేది"

# 11.1 ఓం సర్వ వ్యాపినే నమః

## Om Sarva Vyaapine Namaha





ఒక రోజు జయరామరాజు తన ఎద్దులను మేతకు అడవికి తోలుకునిపోతుంటే, స్వామివారు, "వాటిని అడవిలో మేతకు వదిలేసి రావయ్యా "అని అన్నారు. అలా వదిలేసి వస్తే, అడవిలో వాటికి కాపలా ఎవరు కాస్తారు స్వామి? అని జయరామరాజు అడిగాడు. "పరవాలేదులే తోలేసి వచ్చేయ్" అన్నారు స్వామివారు. అతను స్వామి వారిపైనే భారం వేసి, ఆ అడవిలో పశువులను మేపుకుంటున్నపిల్లలకు అప్పచెప్పి, శ్రీ స్వామివారి చెంతకు వచ్చి కూర్చున్నాడు.

One day, Jayaramaraju was taking his bulls to the forest for grazing. Swami told him to leave those bulls in the forest and come back here. Then Jayaramaraju asked Swami, "Who will take care of my bulls if I leave them there and come to you?" Swami affectionately told him not to worry about it! With full faith on Swami, Jayaramaraju decided to follow His orders. As he saw some cowherd boys on the way, he told them to keep an eye on his cattle, went back to Swami and sat near Him.

"వెయ్యి గొర్రెలలో వున్నా మన గొర్రెను కాలు పట్టి లాక్కురావచ్చు."

## 11.2 ఓం సర్వ వ్యాపినే నమః

## Om Sarva Vyaapine Namaha





కొంతసేపటికి శ్రీ స్వామి వారు ఉన్నపళంగా లేచి, కర్రతీసుకుని, "ధేయ్ ధేయ్" అని అరుస్తూ పది బారల దూరం పోయి, తిరిగి వచ్చి కూర్చున్నారు. ఏమిటి స్వామి, అక్కడ, ఏమి లేకున్నా అదిలిస్తున్నారు?" అని అడిగాడు జయరామరాజు. "నీ ఎద్దులనే అయ్యా!" అన్నారే గాని మరే వివరాలు చెప్పలేదు స్వామి వారు.

After some time, for no apparent reason, Swami picked up a stick, and ran around within ten yards area by shouting "Dhey Dhey." After a few moments, Swami came back and sat quietly. Then Jayaramaraju asked, "Swami, when there is nothing here, whom are you driving away?" Swami simply said that it was indeed your bulls, and did not elaborate any further.

"అందరినీ సమానంగా చూచుకుంటే భగవంతుడు కనిపిస్తాడు."

# 11.3 ఓం సర్వ వ్యాపినే నమః

## Om Sarva Vyaapine Namaha





తెల్లవారి ఎద్దులను ఇంటికి తోలుకొని వచ్చుటకై వెళ్లిన జయరామరాజును చూచి పశువులకాపర్లు ఈ విధంగా చెప్పారు. "నిన్న చిరుతపులి వచ్చి మీ ఎద్దు మీద పడబోతే స్వామి వచ్చి కర్ర తీసుకొని తరిమారు. లేకుంటే మీ ఎద్దులు చిరుతపులి నోట పడియుండును". అంతటా నిండి వుండి సర్వమూ తెలిసిన స్వామివారి ఆజ్ఞలు పాటించుటయే మనకు రక్షణ అని గ్రహించి నడుచు కొనుట మనకు శ్రేయస్కరం

On the next day, cowherd boys narrated to Jayaramaraju as follows: "Swami is a great daredevil! Yesterday, a leopard was about to jump on one of your bulls. Then Swami came there suddenly and chased it away with a stick. If Swami had not come, your bulls would have become the lunch for leopards!" This incident teaches us that we reap great benefits if we scrupulously follow the instructions of the omnipresent Swami.

"వెంకయ్య పేరుమీద పిడికెడు మెతుకులు పెట్టిన వారికి, తెచ్చిన వారికి వారి మంచి చెడ్డలన్నీ మనమే చూడొద్దయ్యా"

# 12.1 ఓం సకాల వర్షధాత్రే నమః
## Om Sakaala Varsha Dhaatre Namaha





ఒకప్పుడు మద్రాసు రాష్ట్రమునుండి ఇద్దరు భక్తులు వచ్చి, స్వామివారితో తమ ప్రాంతములో రెండు సంవత్సరముల నుండి వర్షములు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారని విన్నవించుకున్నారు.

Once, a couple of devotees from Madras state have come to Swami, and appealed, “Swami, there have been no rains around our place for the last couple of years. Because of the scarcity of water, we are facing a lot of problems”.

సద్గురు సేవ అంటే సద్గురువు విశ్వరూపుడని, ఏ జీవిని ఆదరించినా హింసించినా అది గురువుకే చెందుతుందనే ఎరుకతో ప్రతిక్షణం జీవించడం

# 12.2 ఓం సకాల వర్షధాత్రే నమః

## Om Sakaala Varsha Dhaatre Namaha





"భగవంతునికి అర్జీ వ్రాయండయ్యా" అని చెప్పి, స్వామివారు చీటి వ్రాయించి, తన తొడ క్రింద పెట్టుకుని, ఐదు రోజుల పాటు అన్నపానీయాలు, నిద్ర మాని అలాగే కూర్చున్నారు.

Swami said, "Write a petition to the God for rains!" Swami made them write their appeal on a chit. Swami kept that chit under His lap, and sat there in the same posture, and meditated for rains for five days continuously, without taking any food or liquids and without sleeping!

"సంపన్నత్వమంటే దైవీ సంపద లక్షణాలు కలిగివుండటం"

## 12.3 ఓం సకాల వర్షధాత్రే నమః

## Om Sakaala Varsha Dhaatre Namaha





అయిదవరోజు ఆ మద్రాసు ప్రాంతంలో భారీ వర్షం పడి అరగంటలో చెరువులు నిండాయి. ఆ తరువాతనే గొలగమూడిలో ఉన్న శ్రీ స్వామివారు గంజి త్రాగారు.

On the fifth day, there were heavy rains in and around Madras region. Within half an hour, all the lakes and ponds there got filled with the rain water. Only after the falling of the rain, Swami had his porridge!

"సాధారణత్వమంటే గర్వము, అహంకారము లేకుండా "అల్లా మాలిక్" అనే భావాన్ని ఆచరణలో జీర్ణించుకొని ఉండటం"

# 13.1 ఓం భక్త భారభృతాయ నమః

## Om Bhakta Bhaara Britaaya Namaha





గొలగమూడి కాపురస్తురాలు గౌని పెంచలమ్మకు వళ్ళంతా విపరీతమైన దురద. నెలల తరబడి బరికి బరికి వళ్ళంతా మంటలు వచ్చాయి. ఎన్నో వైద్యాలు చేసినా ఉపయోగం లేకపోయింది. ఆమె తన బాధను స్వామి సేవకుల ద్వారా స్వామివారికి విన్నవించుకున్నది. ఆమెను స్వామివారు వెయ్యి రూపాయలు గుండంలో వేయమన్నారు. ఆమె అంత మొత్తం లేదని చెప్పింది. "అయితే పది రూపాయలు వేయమను" అన్నారు. ఆమె తనవద్ద పది పైసలు కూడా లేవని మొరపెట్టుకున్నది.

Gowni Penchalamma, a devotee in Golagamudi, was suffering from a severe skin disease with unbearable itching sensation all over her body. Due to continuous scratching for many months, rashes came over her body. She tried many types of treatments but they all failed. She appealed about her condition to Swami through a servant of Swami. Swami asked her to offer thousand Rupees to the sacred fire. She appealed that she did not have that much money. Then Swami asked to offer at least 10 Rupees. She appealed again that she did not have even 10 paise with her!

"పావలా దొంగిలిస్తే పది రూపాయలు పోతుండ్లాయ్యా!"

# 13.2

## ఓం భక్త భారభృతాయ నమః

## Om Bhakta Bhaara Britaaya Namaha





"ఆమెను ఐదు నిమిషాలు నా ఎదురుగా నిలుచో మనయ్యా" అన్నారు శ్రీ స్వామి వారు. ఆమె అలా నిలుచున్న ఐదు నిమిషాలకు ఆమెను వెళ్ళిపోమ్మన్నారు. ఆ క్షణం నుంచి ఆమెకు దురదలు శాశ్వతంగా నివారణయ్యాయి.

Then the all merciful Swami asked her to stand in front of Him for five minutes. After that, Swami asked her to leave from there. Miraculously, from that very moment, all her rashes and itching got completely cured.

"లాభంలో భాగం తీసుకుంటే పాపంలో కూడా భాగం వస్తుండ్లాయ్యా"

# 13.3 ఓం భక్త భారభృతాయ నమః

## Om Bhakta Bhaara Britaaya Namaha





అయితే ఆ క్షణం నుంచి శ్రీస్వామివారు విపరీతమైన వంటి దురదతో భాదపడుతూ వారంరోజులు దువ్వెనతో ఒళ్ళంతా బరికించుకున్నారు. తమ భక్తులు అంతటి శారీరక బాధలను భరించులేకుండా ఉన్నప్పుడు, వారిపై కరుణతో, ఆ భక్తులు అనివార్యంగా అనుభవించవలసి యున్న కర్మఫలాలను వారి బదులుగా తాను అనుభవించిన ప్రేమమయుడు శ్రీ స్వామి వారు.

But, from that very moment, Swami experienced severe itching and had his body scratched with a comb for about a week. When his devotees could not bear such severe physical pains, because of His boundless kindness and love, Swami took their karma upon himself and Swami has gone through their inevitable karmic results on their behalf.

"వడ్డీ విషయంలో కూడా ధర్మంగా ఉండాలయ్యో"

# 14.1 ఓం రోగ నివారిణే నమః

## Om Roga Nivarine Namaha





బద్వేలులోని ఒక వ్యక్తి తీవ్రమయిన చలిజ్వరంతో బాధపడుతున్నాడు. ఎన్ని వైద్యాలు చేసినా నయం కాక స్వామి వారి వద్దకు వచ్చి శరణువేడాడు..

A person from Badwel was suffering from severe fever and body chills. He tried many treatments but did not get cured. Finally, he resorted to Swami.

'నా ఆరోగ్యం సరిలేదు. ఇక్కడ నొప్పి అక్కడ నొప్పి' అని తనకు చెప్పుకొనే సేవకులతో శ్రీస్వామివారు, "నొప్పి ఎంత అనుభవిస్తే అంత మంచిది గదయ్యా" అనేవారు

## 14.2 ఓం రోగ నివారిణే నమః

## Om Roga Nivarine Namaha





స్వామివారు అతనికి దోశెడు పచ్చి వేరుశనగకాయ పప్పులు పెట్టి తినమన్నారు. అతడు భయంతో అనుమానిస్తూంటే, "అయ్యా నీ జబ్బంతా పోతుంది, తినాలయ్యా" అన్నారు. అతడవి తిన్నాక ఒక ముంతడు పుల్లనీళ్ళు ఇచ్చి త్రాగమన్నారు. అతడు భయపడు తూనే త్రాగాడు. తరువాత ప్రక్కనున్న నదిలోని తడి ఇసుకలో నాలుగు అడుగుల లోతు గుంట తీసి, ఆ గుంటలో అతనిని కూర్చోబెట్టి, మెడవరకు ఇసుకతో పూడ్చి అరగంట తరువాత తీసుకురమ్మని ఆజ్ఞాపించారు. అంత తీవ్ర జ్వరంతో ఉన్న అతనిని అలా చేస్తే, అతడు చనిపోవడం ఖాయమని అందరూ వెనుకాడారు.

Swami gave him a handful of raw peanuts and asked him to eat. When he was hesitating, Swami said, "You have to eat them, and your fever will get cured!" When he had finished eating, Swami gave a pot of buttermilk and asked him to drink. The person drank it with fear. Then Swami ordered his attendants to dig a four feet pit in the nearby shore and bury the man in it up to his neck. Everyone was afraid that if they do so, he will surely die as he was already suffering with a high fever!

"Whatever you desire will be fulfilled if you come here with full faith"

## 14.3 ఓం రోగ నివారిణే నమః

## Om Roga Nivarine Namaha





కాని శ్రీస్వామివారు పదేపదే గట్టిగా చెప్పి అలాగే ఇసుకలో పూడ్పించారు. గుంటలో నుండి బయటకు తీసిన దగ్గర నుండి అతని వ్యాధి పూర్తిగా నయమయిపోయి మామూలుగా భోజనం చేసాడు. సామాన్యంగా పైన చేసిన వైద్యానికి రోగం మరింత ఎక్కువ అవుతుంది. అతనికి రోగము తగ్గడానికి కారణము కేవలము స్వామివారి సంకల్పము మాత్రమే.

But because of repeated insistence of Swami, they finally buried him in the pit for one hour. As soon as the man was taken out of the pit, his fever was completely cured and from then onwards, he ate food as usual. Conventionally, with the above type of treatment, his disease should worsen. but it is only because of Swami's will that his disease got cured!

"Feed the hungry (but) not the belching one"

## 15.1 ఓం సకల సాధు స్వరూపాయ నమః

## Om Sakala Sadhu Swaroopaya Namaha





ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారుగారు శ్రీ వెంకయ్యస్వామి వారిని దర్శించుటకు ముందు, తమ ఇంటివద్ద శ్రీ సాయిబాబా పటము ముందు అగరువత్తి వెలిగించి, "సాయి! మీరు సకల సాధు స్వరూపులు. శ్రీ వెంకయ్య స్వామి వారి రూపంలో ఉన్న మిమ్మలను దర్శించుటకు వెళ్ళుచున్నాను. వారి సన్నిధి, ఆశీర్వచనము విశేషంగా లభించేటట్టు అనుగ్రహించండి" అని ప్రార్థించి గొలగమూడి బయలుదేరారు.

Acharya Sri Ekkirala Bharadwaja Master, before leaving to Sri Venkaiah Swami darshan, has lighted incense sticks in front of Sri Sai Baba and prayed to Him, "Sai! You are the embodiment of all Mahatmas. I am now leaving to have darshan of you in the form of Sri Venkaiah Swami. I seek His infinite presence and bountiful blessings". After that prayer, He left to Golagamudi.

"Equal love for all will enable you to realize God"

# 15.2 ఓం సకల సాధు స్వరూపాయ నమః
## Om Sakala Sadhu Swaroopaya Namaha




నెల్లూరులో పది రోజులు శ్రీస్వామివారు ఉండామనుకున్నారు. భరద్వాజ మాస్టారు గారు విద్యానగర్‌లోని వారి ఇంటి ఫోటోలో ఉన్న బాబాను ప్రార్థించిన సమయంలోనే, నెల్లూరు నుండి శ్రీ స్వామివారు బయలుదేరి ఆ సమయములో బస్సు లేనందున జట్కా బండిలో గొలగమూడికి వచ్చేసారు.

At that time, Sri Swami was camping at Nellore. The initial plan was to stay there for 10 days. Despite buses being unavailable, Sri Swami started to Golagamudi by cart exactly at the same time at which Sri Bharadwaj Master prayed to Sri Sai Baba at His residence in Vidya Nagar.

"We must stick on to dharma even while lending money for interest"

# 15.3 ఓం సకల సాధు స్వరూపాయ నమః
## Om Sakala Sadhu Swaroopaya Namaha





ఆ విధముగా శ్రీ వెంకయ్యస్వామి, తాము - సాయిబాబా వేరు కాదని అనుభవ పూర్వకముగా తెలియజేసారు.

Thus, Swami has assured and gave the experience that He and Sri Sai Baba are one and the same.

"We must achieve nobility, simplicity and service to Sadguru"

## 16.1 ఓం స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః

## Om Smriti Matra Prasannaaya Namaha





శ్రీ భరద్వాజ మాష్టారు శ్రీ వెంకయ్య స్వామి వారిని దర్శించమని శ్రీ పెసల సుబ్బరామయ్యగారికి చాలా సార్లు చెప్పేవారు. "వెంకయ్యస్వామి భూమి మీద దేవుడు. నీకు నమ్మకం కలగాలంటే పరీక్షించుకో" అని పరీక్ష కూడా వారే చెప్పారు.

Sri Bharadwaj Master told many times to Sri Pesala Subbaramaiah sir to visit Sri Venkaiah Swami. "Venkaiah Swami is a living God on the Earth. You can even test Him to get confirmation of it!" He even told Sri Subbaramaiah sir how to test Bhagavan Sri Swami.

"I will pick up my lamb even though it is in a herd of thousand"

# 16.2 ఓం స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః

## Om Smriti Matra Prasannaaya Namaha



ఎవరి నుండీ ఏమీ గ్రహించని శ్రీ స్వామి వారు నన్నడిగి తినేందుకు ఏదైనా పెట్టించుకోవాలనీ, ఎవ్వరినీ తాకనివ్వని శ్రీ స్వామి నా చేత కాళ్లకు నూనె పూయించు కోవాలని కోరుకుని, సాయి నామం స్మరించుకోమని భరద్వాజ మాస్టారు చెప్పారు.

Sri Bharadwaj Master told Sri Subbaramaiah Sir that Sri Swami would never take anything from anyone. Also He never allowed anyone to touch Him. So He told Sri Subbaramaiah sir to pray to Sri Sai that Sri Swami had to ask him on His own to give something to eat. Also He had to ask Sri Subbaramaiah sir to massage his feet with oil!

"I will be responding as per one's faith"

# 16.3 ఓం స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః

## Om Smriti Matra Prasannaaya Namaha





అదే విధంగా వారు శ్రీ స్వామివారి చెంత సాయి నామం స్మరిస్తూ కూర్చుంటే, శ్రీ స్వామికి కాపలాగా ఉన్న ఇద్దరు సేవకులు, బుద్ధి పని చేయక ఒకేసారి ఎటో వెళ్ళి పోయారు. సుబ్బరామయ్య గారు సిద్ధంగా ఉంచుకున్న శనగలు - బెల్లం పొడిని శ్రీ స్వామి వారే అడిగి పెట్టించు కుని తిన్నారు. శరీరమంతా నూనె వారి చేత రాయించుకున్నారు.

Just as the Bharadwaja Master said, as soon as Subbaramaiah sir started chanting Sri Sai's name, the two attendants who stood as guards at Sri Swami went out together leaving Sri Swami alone. Sri Swami soon asked for the peanuts-jaggery powder that was kept ready by sir, and ate it. He even asked sir to massage his entire body with oil.

"We must achieve nobility, simplicity and service to Sadguru"

## 17.1 ఓం విశ్వరూపాయ నమః

## Om Viswa Roopaya Namaha





పెనవర్తిలోని లక్ష్మినరసారెడ్డిగారి జత ఎద్దులు 1983 లో తప్పిపోయాయి. నెల రోజులు వెతికినా దొరకలేదు. నరసారెడ్డిగారి భార్య ఒక నాటి రాత్రి కన్నీటితో శ్రీ స్వామివారి పటానికి నమస్కరించి, "మా ఎద్దులు తప్పిపోయాయి. అవి లేకుండా ఎలా సేద్యం చేసి కుటుంబాన్ని పోషించుకోవాలి?" అని ఆర్తితో ప్రార్థించి నిద్రపోయింది.

A pair of bulls owned by Laxmi Narasa Reddy in Penavarti went missing in 1983. They were unable to trace them even after a month-long search. One night before going to the bed, his wife bowed in front of the Swami's photo with devotion, wept and prayed wholeheartedly saying, "Swami! How to cultivate the land and feed the family without bulls?"

"Even if you leave me I will not leave you"

# 17.2 ఓం విశ్వరూపాయ నమః

## Om Viswa Roopaya Namaha





ఆమెకు ఆ రాత్రి స్వప్నంలో శ్రీ స్వామి వారు కనిపించారు. ఆయనకు మోకాళ్లకు క్రిందంతా ముళ్ళు గీచుకుని రక్తం కారుతున్నది. ఆ కలలోనే స్వామి ఆమెతో, "నీ ఎద్దులు తోలుకు వచ్చేసరికి చూడమ్మా, నాకాళ్ళకు నెత్తురు ఎలా కారుతున్నదో! " అన్నారు.

That night, Sri Swami appeared in her dream with scratches and blood stains all over his knees. Further to it Sri Swami showed her his knees and said, "See how blood is bleeding from my legs as I guided your bulls to your doorsteps!"

"You take it for granted that Venkaiah is in all creatures"

# 17.3

## ఓం విశ్వరూపాయ నమః

## Om Viswa Roopaya Namaha





మెలకువ వచ్చి ఇంటి తలుపు తీసి చూస్తే నిజంగానే ఎద్దులు వాకిట ముందు ఉన్నాయి. వాటి శరీరాలపై కూడా ముళ్ళకంప గీచుకుని రక్తం కారుతున్నది. విశ్వమంతటా వ్యాపించి ఉన్న చైతన్యమే శ్రీస్వామివారి నిజరూపం. ఆర్తితో మన బాధలు స్వామివారి చిత్రపటానికి విన్నవించుకుంటే, భౌతిక దేహంతో ఉన్న స్వామివారికి చెప్పుకున్నట్లే. స్వామి వారికి, వారి చిత్రపటానికి భేదం లేదు.

She immediately woke up and opened the door. To her surprise, the missing bulls were at the doorsteps with blood scratches made by the thorny bushes on their way home. Omnipresence is the real state of Swami, who has permeated the entire Universe. There is no difference between the photo of Sri Swami and Himself. When we earnestly pray to Him, we are bound to get His response promptly.

"I am responsible for the welfare of all the people who give and bring a morsel of food in my name"

# 18.1 ఓం త్రికాలజ్ఞాయ నమః

## Om Trikaalajnaaya Namaha





శ్రీ స్వామి వారు, మరికొందరు భక్తులు సోమశిల పర్వతములలోని పంచలింగాల కోన మీదుగా వెళుతుండగా, విశ్రాంతి కొరకు అక్కడ ఒక చోట కూర్చుందామని, శ్రీ స్వామి వారిని ఆగమని భక్తులు అర్థించారు.

Once, Sri Swami and a few of His devotees were touring through Pancha-lingala-kona of Somasila hills. Devotees requested Sri Swami to stop at a place and take rest for sometime.

When a devotee asked for a mantra, Swami said, "There is no mantra or tantra. Go ahead with Vichara" (discrimination)"

# 18.2

## ఓం త్రికాలజ్ఞాయ నమః

## Om Trikaalajnaaya Namaha





అప్పుడు శ్రీ స్వామివారు ఆ భక్తులతో, "అబ్బా! ఇక్కడ కూర్చోకూడదు, పడుకోకూడదు, ప్రమాదం" అని చెప్పి, అందరినీ అక్కడ నుండి తీసుకుని వెళ్ళిపోయారు. దానితో ఆ రాత్రికి వారందరూ వేరే చోట విశ్రమించారు.

Sri Swami responded saying, "Oh no! it is dangerous to sit or rest here!" and continued the journey. So they rested that night at another place.

"It is nothing great if a monk sticks onto dharma.
It is great if a householder sticks onto dharma"

# 18.3

## ఓం త్రికాలజ్ఞాయ నమః

## Om Trikaalajnaaya Namaha





స్వామి వారు భక్తులతో కలిసి తిరుగు ప్రయాణంలో వస్తూండగా ఆ ప్రదేశంలో చూస్తే కొండ చరియలు విరిగిపడి, అక్కడ పెద్ద పెద్ద బండలు పడి ఉన్నాయి. భక్తులు అక్కడ విశ్రమించకుండా చేసి, వారిని పెద్ద ప్రమాదం నుండి తప్పించారు. శ్రీ స్వామివారు ఎప్పుడు, ఎక్కడ, ఏమి, ఎలా జరగబోతుందో చక్కగా తెలిసిన మహనీయులు. భూత, భవిష్యత్ వర్తమానములు స్పష్టంగా తెలిసిన త్రికాలజ్ఞులు. కేవలము తెలియడము మాత్రమే కాక, తనను ఆశ్రయించిన వారిని రాబోయే ఆపదల నుండి రక్షించగల సర్వసమర్థులు.

On their way back, they noticed that the place was having huge landslides filled with big rocks all around. Sri Swami has saved the devotees from that calamity by not letting them to rest at that place. One shall feel the presence of Sri Swami with solicitation. He is present everywhere (omnipresent) and knows all times (omniscient), - past, present and future. He knows about every incident of His devotees, and He is omnipotent who rescues and saves His devotees from difficulties.

"If greed is lost everything is lost"

# 19.1

## ఓం భక్తవత్సలాయ నమః

## Om Bhakta Vatsalaya Namaha





తూపిలి వెంకయ్యగారు శ్రీ స్వామివారికి, వారి బృందానికి ఎంతో శ్రద్ధతో బట్టలు ఉతికేవారు. ఒక రోజు అర్ధరాత్రి అతని ఇంటిలో ఒక దొంగ పడి, ఇంటిలోని సామానులన్నీ దొంగిలించడానికి మూటగట్టుకున్నాడు. ఇంతలో ఆ దొంగ వీపు మీద ఎవరో బలంగా చరిచినట్టు అనిపించి, "ఎక్కడవి అక్కడ పెట్టేయి" అని గద్దించి చెప్పినట్లు వినిపించింది. ఒక్కక్షణంలో అతని ఓపిక అంతా పోయి, నీరసంతో కూలబడ్డాడు.

Tupili Venkaiah used to wash clothes for Sri Swami and his servants with great devotion. One night, a thief entered his house. He felt that someone had slapped on his back. Somehow he bundled the things in a blanket. But some invisible voice commanded him to keep all the things in their original place. He could not but obey the "voice" in fear. The thief has lost all his strength and hence he could not move.

"You will incur a loss of ten rupees for stealing a quarter of a rupee"

# 19.2

## ఓం భక్తవత్సలాయ నమః

## Om Bhakta Vatsalaya Namaha





గాఢనిద్రలో ఉన్న వెంకయ్యను ఎవరో తట్టి లేపినట్లుగా అనిపించి మెలకువ వచ్చి లేచాడు. దీపం వద్దకు వెళుతున్న అతను నట్టింట్లో కూర్చుని ఉన్న దొంగను చూచి గట్టిగా అరిచాడు. ఆ అరుపుకి ఇంటిలోని వారందరూ కూడా లేచి, సామానులన్నీ తన చుట్టూ పరుచుకుని, వాటి మధ్యలో కూర్చున్న ఆ దొంగను పట్టుకొని కట్టేశారు.

Meanwhile, Venkaiah, who was in deep sleep, felt as if someone was tapping him and woke up. To light his beedi at the lamp, he went into his house. He saw in the darkness a man sitting in the centre of the house with clothes, utensils spread around him. He shouted aloud in fear. With that shout, everyone in the house woke up and tied the thief with a rope.

"If we crave for a share in the profit, we should also share the sin"

## 19.3

# ఓం భక్తవత్సలాయ నమః

# Om Bhakta Vatsalaya Namaha





"ఏమిరా అంతా సులువుగా మాకు చిక్కిపోయావు?" అని వారు ఆ దొంగని అడిగితే, "ఎవరో నా వీపు మీద గట్టిగా కొట్టి, గద్దించినట్లు అనిపించి, శక్తి అంతా పోయి, కళ్ల కనబడక, ఇలా కూలబడిపోయాను. లేకుంటే మిమ్మల నందరినీ కొట్టి ఈ సామానులన్నీ ఎప్పుడో తీసికుపోయేవాడిని" అని చెప్పాడు. ఎంతో శ్రద్ధతో సేవ చేస్తూ, తననే నమ్ముకున్న భక్తులను, వాత్సల్యంతో కంటికి రెప్పలా రక్షించుకుంటారు స్వామివారు.

They asked the thief with curiosity that why he did not run away and escape. He replied, "Someone thrashed me on my back and commanded me. With that, I lost all my strength, my eyes went blind and I collapsed." Sri Swami protects His devotees just like eyelids protect the eyes.

"If we crave for a share in the profit, we should also share the sin"

# 20.1

## ఓం నిత్య సత్యాయ నమః

## Om Nitya Satyaaya Namaha





శ్రీ స్వామివారు ఆగష్టు 24,1982 న మహాసమాధి చెందారు. తమ భౌతిక శరీరమును విడిచిపెట్టినప్పటికీ, విశ్వ మంతటా నిండి ఉన్న చైతన్యమే తానైన స్థితిలో ఉన్న స్వామివారు, ఇప్పటికీ తనను ఆశ్రయించిన భక్తుల కష్టాలను తొలగిస్తూ, వారిని ధర్మమార్గంలో నడిపిస్తూ, నేటికీ నిత్య సత్యులయి వెలుగొందుతున్నారు. అందుకు నిదర్శనాలు కోకొల్లలు. అందులో నుండి ఒక ఉదాహరణ: నెల్లూరులోని ఇరగా శ్రీదేవమ్మగారి అబ్బాయికి 1989 లో 3 సం॥ల వయస్సులో జ్వరం వచ్చి, రెండు కాళ్ళు చచ్చుబడిపోయి ముడుచుకుపోయాయి. డాక్టర్లు పరీక్షలు చేసి పోలియో అని చెప్పారు. ఎన్నిచోట్ల వైద్యం చేయించినా ఏమాత్రం గుణం కనిపించలేదు.

Sri Swami shed off his mortal coil on 24 August 1982. Yet, He lives forever in his subtle form, protecting His devotees from their miseries and leading them on the path of righteousness. There are many instances to prove this. One of it is as follows: Iraga Sri Devamma is a devotee of Swami from Nellore. In 1989, her 3 year old son suffered from fever. Both his legs were paralysed. The doctors told them that it was a polio case. They tried treatments at many places but all of them were of no use.

"What is it that you gain from having a Darshan of the Maharaja of Mysore? You reap what you sow"

# 20.2 ఓం నిత్య సత్యాయ నమః

## Om Nitya Satyaaya Namaha





ఒక రోజు ఆమె అన్నగారు ఆమెకు స్వామి పటం చూపించి, ఆయన గొప్పతనాన్ని గూర్చి చెప్పారు. స్వామివారి పటం చూడగానే, దుఃఖం ఆపుకోలేక, చంకనున్న బిడ్డను స్వామి పటం ముందు పడేసి, చాలా సేపు ఏడ్చింది. ఆనాటి రాత్రి ఆమెకు స్వప్నంలో స్వామి కనిపించి, ఆ బిడ్డ వీపంతా ప్రేమగా నిమిరి, చెయ్యి పట్టుకుని చక్కగా నడిపించారు. మరునాటి నుండి ఆ పిల్లవాడు ఏ ఇబ్బంది లేకుండా చక్కగా లేచి తిరుగసాగాడు!

One day, her elder brother showed her the photo of Swami and told her about His greatness. On seeing the photo, she could not control her grief. She kept her child in front of the photo and wept for a long time. On that night, in her dream, she saw Swami patting her son's back affectionately, held his hand and made him walk. The next day, to her utter surprise, her son started walking without any support and discomfort.

"What is it that you gain from having a Darshan of the Maharaja of Mysore? You reap what you sow"

# 20.3 ఓం నిత్య సత్యాయ నమః

## Om Nitya Satyaaya Namaha





"స్వామీ! మీరు శరీరం విడిచిపెట్టి పోయాక మా పరిస్థితి ఏమిటి?" అని అడిగిన సేవకులతో స్వామివారు, "పోయేదెక్కడికయ్యా? సూర్య చంద్రులు ఉండేంత వరకూ నేనూ ఉండేదే గదయ్యా!" అని చెప్పారు. "అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని రాసుకోయ్యా!" అన్న స్వామివారి మాటలను గుర్తుంచుకుని, మహానీయులు బోధించి నట్లుగా జీవించ డానికి యత్నిస్తుంటే, నిత్యసత్యులయిన స్వామివారి చల్లని రక్షణ ఎల్లవేళలా మనకు ఉంటుంది.

Some of Swami's servants asked, "Swami, what is our fate when you leave you mortal coil?" Swami replied, "Where will I go? I will be there till the Sun and the Moon exist!" We should always remember His words, "I exist in all creatures." If we abide by the teachings of Mahatmas like Swami, and lead a virtuous life, then Swami, who is eternal, shall always protect us at every moment of our life.

"What is it that you gain from having a Darshan of the Maharaja of Mysore? You reap what you sow"




స్వామికి ప్రీతిపాత్రమైన నామస్మరణ చేసి తరిద్దాం!!














చిత్రములు : శ్రీ మోపూరు రామశేషు గారు

Designer : శ్రీ రవిచంద్రగారు, ఆదిత్య గ్రాఫిక్స్

సంకలనం : గొర్తి రవి, బి. జగదీశ్

పర్యవేక్షణ : శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ సభ్యులు

వెల / Price : రూ॥ 35/-

ప్రాప్తిస్థానము

శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్, గొలగమూడి, నెల్లూరు జిల్లా - 524321

SMST Webpage : http://saimastersevatrust.org

https://www.youtube.com/c/SaiMasterSevaTrust